www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 30 డిసెంబర్ 2022

5

తిరుపతి

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి సాదర వీడ్కోలు

ప్రజాశక్తి- రేణిగుంట

మూడు రోజుల తిరుపతి జిల్లా పర్యటన ముగించుకుని విజయవాడలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో డిసెంబర్ 30వ తేదీన పాల్గొనేందుకు రేణిగుంట విమానాశ్రయం నుండి గురువారం సాయంత్రం 5.40 కి పయనమైన.భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డా. ధనంజయ వై చంద్రచూడ్‌కి సాదర వీడ్కోలు లభించింది. ఈ సందర్భంగా సిజేఐకి కలెక్టర్ వెంకటరమణారెడ్డి వెంకటేశ్వర స్వామి ప్రతిమను అందచేసారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఏపీ హైకోర్టు లక్ష్మణరావు, టిటిడి చైర్మన్ వై వి సుబ్బారెడ్డి, ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, మూడవ అడిషనల్ జిల్లా జడ్జి వీర్రాజు, ప్రోటోకాల్ మేజిస్ట్రేట్ కోటేశ్వరరావు, శ్రీకాళహస్తి ఆర్డిఓ రామారావు, డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు, అడిషనల్ ఎస్పీ కులశేఖర్, ప్రోటోకాల్ సూపరింటెండెంట్ ధనుంజయ నాయుడు, జిల్లా బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ దినకర్ పాల్గొన్నారు.

బిల్లులు ఇప్పించండి మహాప్రభో



టిటిడి కాంట్రాక్టర్లు లబోదిబో
'ఈ'బుక్‌పై అవగాహన లేని ఇంజినీరింగ్ శాఖ
'ఏకాదశి' పనులు చేయడానికి ముందుకురాని వైనం

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

తిరుమల-తిరుపతి ఆధ్యాత్మిక కేంద్రం. నిత్యం ఏడాది పొడవునా అభివద్ధి కార్యక్రమాలు జరుగుతూనే వుంటాయి. గత 45 రోజులుగా ఈ బుక్తో అవగాహన లేక టీటీడీ కాంట్రాక్టర్లు చేసిన అభివద్ధి పనులకు నిధులు పుష్కలంగా ఉన్నప్పటికీ కాంట్రాక్టర్ బిల్లులు ఇవ్వడంలో మంజూరు చేయలేక సతమతమవుతున్నారు. టిటిడి ఇంజనీరింగ్ శాఖలో 50 మంది ఏఈలు , జెఇలు 70 మంది ఉన్నప్పటికీ 'ఎం' బుక్‌పై మాత్రమే అవగాహన ఉంది. అక్టోబర్ 1వ తారీకు నుంచి టిటిడి అభివద్ధి కార్యక్రమాలలో పనులకు గాను పారదర్శకత తీసుకురావడానికి ప్రభుత్వంలో ఈ విధానం లేనప్పటికీ టీటీడీ ఒక అడుగు ముందుకు వేసి ఈ బుక్ విధానాన్ని తీసుకువచ్చింది. అయితే అక్కడే అసలు బాధ మొదలైంది. దాదాపు 45 రోజులుగా 40 నుంచి 50 కోట్లు వరకు కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బకాయిలు మంజూరు చేయవలసి ఉంది. దాంట్లో ఇటు ఇంజనీరింగ్ శాఖకి కనీస అవగాహన లేకపోవడంతో బిల్లులు మంజూరు కాక కాంట్రాక్టర్ డబ్బులు రాక ఎక్కడ పనులు అక్కడే వదిలేస్తూ అభివద్ధి కార్యక్రమాలు చేయలేక నానా అవస్థలు పడుతున్నారు. వైకుంఠ ఏకాదశి నాడు తిరుమలకు వచ్చే భక్తులకి ఏర్పాట్లు రీత్యా కిందిస్థాయి అధికారులు ఇంజనీరింగ్ శాఖ పనులకు చేయించుకోవడానికి కాంట్రాక్టర్ ని టెండర్లు ,ఇనానిమిషన్ వర్కులు పిలవగా కాంట్రాక్టర్లు 'మేము రాము' అని తెగేసి చెబుతున్నారు. దీంతో చేసేదిలేక ఇంజనీరింగ్ శాఖలో దిగువసాయి అధికారులు తల పట్టుకుంటున్నారు. టీటీడీలో కీలక శాఖలో ఉండే అధికారి తమకేమీ పట్టనట్లు వ్యవహరించడంతో ఇంజనీరింగ్ శాఖలో పనిచేసిన అనుభవం కలిగిన వారు సైతం విధానాన్ని చూసి ఆశ్చర్యపోతున్నారు. ఇదే విధంగా కొనసాగితే భవిష్యత్తులో ఇంజనీరింగ్ శాఖ నుంచి తీవ్ర ఆరోపణలు ఎదుర్కొనే అవకాశం లేకపోలేదు. ఇకనైనా పై స్థాయి అధికారులు చొరవ తీసుకొని 'ఈ' బుక్ పై అవగాహన కల్పించి కాంట్రాక్టర్లకు రావాల్సిన బిల్లులు చెల్లించవలసిందిగా కోరుతున్నారు.

తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం :

ఎం.నరసింహారెడ్డి, కాంట్రాక్టు అసోసియేషన్ అధ్యక్షులు

టీటీడీలో గతంలో ఎన్నడూ లేని విధంగా కొత్త కొత్త పాలసీలను తీసుకొచ్చి కనీసం అవగాహన లేక రోజుకు ఒక విధానంతో ఈ బుక్ ని తీసుకువచ్చారు. దీంతో మాకు బిల్లులు డిలీట్ అవుతున్నది వాస్తవం. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించవలసిన అవసరం ఉంది.

లైంగిక వేధింపులకు పాల్పడిన రమణను సస్పెండ్ చేయాలి : ఐద్వా

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతిలో సరస్వతి టీ.ఎల్‌ఎఫ్‌లో పనిచేస్తున్న ఆర్‌పిని లైంగిక వేధింపులకు గురి చేసిన రమణపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం, మహిళా సమాఖ్య, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో బైరాగిపట్టెడలోని పిడి ఆఫీస్ ముందర నిరసన జరిగింది. అనంతరం పీడీకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి డాక్టర్ పి సాయి లక్ష్మి, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి నదియా, డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జయచంద్ర మాట్లాడుతూ టిఎల్ చేస్తున్న పుష్పలతను వేధింపులకు గురిచేసిన సీఎం రమణను సస్పెండ్ చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఆయనకు సహకరించలేదు అనే కారణంతో పై అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చినందుకు ఆఫీసు ముందర నిద్రమాత్రలు మింగారని తెలిపారు. ప్రస్తుతం అపస్మారక స్థితిలో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. డ్వాక్రా సంఘాల్లో జరుగుతున్న అవినీతిపై విచారణ జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఎం జయంతి, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మంజుల, ఐద్వా నాయకులు పౌర్ణమి, కోములమ్మ, సావిత్రి, మంగమ్మ, రమాదేవి, డి.వై.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి కె.సుమన్, నాయకులు చిన్నబాబు, విశ్వనాధ్, చరణ్, నరేంద్ర, భాస్కర్, డిఎంసి భాస్కర్ పాల్గొన్నారు.

టిటిడి ఉద్యోగుల మనోభావాలను దెబ్బతీయొద్దు : సిపిఎం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ప్రతి సంవత్సరం టీటీడీలో వైకుంఠ ఏకాదశి, ద్వాదశి రోజున టీటీడీ ఉద్యోగులకు మహా ద్వారం నుండి, వారి కుటుంబ సభ్యులకు వైకుంఠం క్యూ లైన్ లో సర్వదర్శనానికి వెళ్లే సౌకర్యం ఉండేదని, ఇప్పుడు ఆ సౌకర్యాన్ని ఎత్తివేస్తూ టిటిడి సర్క్యులర్ జారీ చేయడం అన్యాయమని, ఉద్యోగుల మనోభావాలు దెబ్బతినే నిర్ణయాన్ని ఉపసంహరించుకొని, గతంలో ఉన్న పాత విధానాన్ని కొనసాగించి దర్శన సౌకర్యం కల్పించాలని సిపిఎం నగర కార్యదర్శి టి సుబ్రమణ్యం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. వేలాది మంది భక్తులకు ప్రతినిత్యం ఉద్యోగులు రాత్రి పగళ్ళు సేవలందిస్తూ అహర్నిశలు కషి చేస్తున్నారని, అటువంటి ఉద్యోగులకు వైకుంఠ ఏకాదశి రోజున వారి కుటుంబ సభ్యులతో దర్శనం చేసుకునే అవకాశాన్ని కల్పించకపోవడంలో ఉన్న మతలబు ఏంటని ప్రశ్నించారు. రోజుకు 2వేల మందికి రేషన్ పద్ధతిలో దర్శనం కల్పించడం అంటే ఉద్యోగులలో చిచ్చు పెట్టడమేనని విమర్శించారు. టిటిడి తీసుకున్న నిర్ణయం ఉద్యోగుల హక్కులు కాలరాయడమే కాకుండా మనోభావాలను దెబ్బతీస్తుందని అన్నారు. టీటీడీ తీసుకున్న అనాలోచిత నిర్ణయాన్ని ఉపసంహరించుకొని, గతంలో ఉన్న మాదిరిగానే వైకుంఠ ఏకాదశి, ద్వాదశి రోజున దర్శన సౌకర్యం కల్పించుటకు పునరాలోచించుకోవాలని పేర్కొన్నారు.

తిరుమల శ్రీవారికి స్వర్ణాభరణాలు విరాళం

ప్రజాశక్తి -తిరుమల

తిరుపతి, చిత్తూరులోని కెవిఆర్ జ్యూయలర్స్ వ్యవస్థాపకులు కెఆర్.నారాయణమూర్తి, ఆయన భార్య కెఎన్.స్వర్ణగౌరి ఇతర కుటుంబ సభ్యులు కలిసి గురువారం తిరుమల శ్రీవారికి మూడు రకాల స్వర్ణాభరణాలను విరాళంగా అందించారు. ఈ ఆభరణాలను శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టిటిడి చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, ఈవో(ఎఫ్ఏసి) అనిల్ కుమార్ సింఘాల్‌కు అందించారు. సుమారు 1756 గ్రాములు బరువుగల ఈ ఆభరణాల విలువ దాదాపు రూ.1.30 కోట్లు. వీటిలో మూలవిరాట్ కోసం ఒక జత కర్ణాభరణాలు, శ్రీమలయప్ప స్వామివారికి యజ్ఞోపవీతం, శ్రీదేవి, భూదేవి సమేత

శ్రీమలయప్పస్వామివారికి విలువైన రాళ్లు పొదిగిన మూడు పతకాలు ఉన్నాయి. దాత గతేడాది డిసెంబరులో సుమారు రూ.3 కోట్లు విలువైన కటి, వరద హస్తాలను శ్రీవారికి కానుకగా అందించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు పోకల అశోక్‌కుమార్, ఆలయ డెప్యూటీ ఈవో రమేష్‌బాబు పాల్గొన్నారు.

ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళం

ప్రజాశక్తి -తిరుమల

టిటిడి ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు గురువారం రూ.10 లక్షలు విరాళంగా అందింది. చెన్నైకి చెందిన సి.సెంథిల్ కుమార్ అనే భక్తుడు తన సంస్థ అయిన గ్రీన్ డెజిల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున ఈ విరాళం అందించారు. డిడిని తిరుమలలోని మాతశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో ఏఈఓ గోపినాధ్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్వీయూలో 'ఎఫ్ఆర్ఎస్' అవకతవకలు

ప్రజాశక్తి - తిరుపతి ప్రతినిధి

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న ఫేస్ రీడింగ్ అటెండెన్స్ బోధన సిబ్బందికి మాత్రమే తీసుకోవడం జరుగుతుంది. రాష్ట్రంలోని మిగిలిన అన్ని విశ్వవిద్యాలయాల్లో బోధన, బోధనేతర సిబ్బంది అందరికీ కలిపి విద్యార్థులకూ ఫేస్ రీడింగ్‌ని అటెండెన్స్‌గా తీసుకుంటున్నారు. అయితే శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో విచిత్రంగా కొంతమంది బోధన సిబ్బంది ఫేస్ రీడింగ్ పై తమ అనుయాయులకు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ఈ విషయంలో భారీ స్థాయిలో అవకతవకలు జరుగుతున్నట్లు వర్సిటీలో ప్రచారం జరుగుతుంది. ఈ విషయంలో అకడమిక్ కన్సల్టెంట్‌కు ఒక్కొక్కరికి ఒక్కొక్క విధంగా ఫేస్

రీడింగ్‌లో డెజిగ్నేషన్లు మార్చడం జరుగుతున్నా ఉన్నతాధికారులు చూసి చూడనట్లు పోతున్నారని అకడమిక్ కన్సల్టెంట్ సంఘం నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది క్లర్కులు, ఏఏఓలు పరిపాలన భవనంలో తమ చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు. మరి కొన్ని కాలేజీల్లో ఫేస్ రీడింగ్ ఇన్చార్జులుగా నియమించిన వారు కూడా తమకు నచ్చిన వారికి, అనుయాయులకు డిజిగ్నేషన్లో పలు రకాలుగా పెడుతుండడం బాధాకరమని అకడెమిక్ కన్సల్టెంట్ అసోసియేషన్ నేతలు తీవ్రంగా మండిపడుతున్నారు. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని వారు పేర్కొంటున్నారు. అంతేకాకుండా వర్సిటీలో పరిపాలన భవనం, వివిధ కళాశాలలోనీ ప్రిన్సిపల్ ఆఫీసులలో ఏళ్ల తరబడి పాతుకుపోయి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని నేతలు ఆరోపిస్తున్నారు. వెంటనే ఫేస్ రీడింగ్ ని బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులకు అందరికి కూడా కంపల్సరీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే అకాడమిక్ కన్సల్టెంట్ల డిజిగ్నేషన్ ఉన్నతాధికారుల సూచన మేరకు అందరికీ ఒకే విధంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలికి, ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

తుమ్మలగుంటలో సుబ్రమణ్యం రెడ్డి కర్మక్రియలు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తండ్రి చెవిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి (మణి రెడ్డి) కర్మక్రియలు గురువారం జరిగాయి. పది రోజుల క్రితం చెవిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి మతి చెందిన విషయం విదితమే. తుమ్మలగుంట గ్రామంలోని ఎమ్మెల్యే చెవిరెడ్డి ఇంట జరిగిన కర్మక్రియలు కార్యక్రమానికి వేలాదిగా జనం తరలివచ్చారు. ఎమ్మెల్యే ఇంట జరిగిన శుభస్వీకరణకు రాష్ట్ర నలు మూలల నుంచి కొంత మంది ప్రముఖులు హాజరై చెవిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించారు.

తండ్రి మరణంతో విషాదం చోటు చేసుకున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి ఇంటికి చేరుకున్న

ఎమ్మెల్యే చెవిరెడ్డిని ప్రముఖుల పరామర్శ

పలువురు ప్రముఖులు కుటుంబ సభ్యులు అందరినీ పరామర్శించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి, ఎమ్మెల్యేలు జంగాలపల్లి శ్రీనివాసులు, వల్లభనేని వంశీ, చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, మాజీ టీటీడీ పాలక మండలి చైర్మెన్ కనుమూరి బాపిరాజు దంపతులు, తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ శిరీషా, డిప్యూటీ మేయర్ అభినయ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు, జిల్లా కలెక్టర్ వెంకట రమణా రెడ్డి, డీఐజీ రవిప్రకాష్, ఎస్పీ పరమేశ్వర రెడ్డి, తుడా వీసీ హరికష్ణ, తుడా కార్యదర్శి లక్ష్మీ, పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డిలు చెవిరెడ్డి ఇంటికి చేరుకుని ఓదార్చారు.

ఇరుకైన సందుల్లో సభలు వద్దు : మంత్రి పెద్దిరెడ్డి

ప్రజాశక్తి - పుంగనూరు, తిరుమల

ఇరుకైన సందుల్లో, చిన్న చిన్న జంక్షన్లలో ఇలాంటి ఘటనలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, అలాంటి చోట్ల సమావేశాలకు అనుమతి ఇవ్వరాదని సిఎస్, డిజిపి, కలెక్టర్‌కు మంత్రి పెద్దిరెడ్డి హితవు పలికారు. కందుకూరు ఘటనపై మంత్రి పెద్దిరెడ్డి 'పల్లెబాట' కార్యక్రమంలో భాగంగా స్పందించారు. ఎనిమిది మంది పార్టీ కార్యకర్తలు మృతిచెందితే అయ్యోపాపం అని లేకుండా సమావేశం కొనసాగించడం బాధాకరమన్నారు. అవన్నీ ప్రజలు గమనిస్తున్నారన్నారు. అధికారంలోకి రావాలన్న తపన చంద్రబాబులో కనిపిస్తుందన్నారు. నారా లోకేష్ పాదయాత్ర చేస్తున్నారని పత్రికల్లో చూశానని, అందులో ఆశ్చర్యం లేదని, రోజుకు 10 కిలోమీటర్లు నడవడం ఆయన ఆరోగ్యానికి మంచిదన్నారు. గతంలో 30 ఏళ్లు పుంగనూరు ఒకే కుటుంబం చేతిలో ఉందని, వారు అభివృద్ధి చేసుంటే ఈరోజు ఇలా కష్టపడే పరిస్థితి ఉండేది కాదన్నారు. లోకేష్ పాదయాత్రకు, జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రకు నక్కకు, నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు.

ఘటన బాధాకరం : ఆర్‌కె రోజా

మంత్రి ఆర్‌కె రోజా కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు మీటింగ్‌లో జరిగిన ఘటన చూస్తుంటే చాలా బాధేస్తోందని, తన సభ సక్సెస్ కోసం ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారన్నారు.

విద్యార్థుల సమస్యల పరిష్కారమే ఎస్ఎఫ్ఐ ధ్యేయం

ప్రజాశక్తి - క్యాంపస్

విద్యార్థుల సమస్యల పరిష్కారమే ఎస్ఎఫ్ఐ ధ్యేయమని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.మాధవ్ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జయప్రదం కోరుతూ శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నందు ఎస్ఎఫ్ఐ నాయకులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి యన్. మాధవ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను పూర్తి గా ప్రయివేటీకరణ చేసేందుకు వీలుగా నూతన జాతీయ విద్యా విధానం ద్వారా ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే మన రాష్ట్రంలో కేంద్రికత అడ్మిషన్లు కు సంబంధించి ఎపి పిజి సెట్, ఎపి ఆర్ సెట్, డిగ్రీ రాష్ట్ర వ్యాప్త అడ్మిషన్లు ఫలితంగా ప్రభుత్వ కళాశాలలో సగానికి పైగా అడ్మిషన్లు తగ్గిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు అడ్మిషన్లు తగ్గుదల సాకు పేరు తో మూసి వేసే ప్రయత్నాలను ప్రారంభించారని, పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే ఇటువంటి విధానాలకు వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ పోరాటం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవి, ఆఫీస్ బేరర్స్ అక్బర్, ఉరుకుంద, హరిత, తేజ నాయకులు శివ, పథ్వి,రవి, సునీల్, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

'వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు' వేగవంతం చేయాలి

తిరుపతి టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష రీసర్వే తో పాటు పత్రాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని సి.సి.ఎల్.ఏ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. గురువారం విజయవాడ సి.సి.ఎల్.ఏ కార్యాలయం నుండి వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం (సమగ్ర సర్వే) కార్యాచరణ, అమలు తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్ లతో స్పెషల్ సి ఎస్ సాయి ప్రసాద్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ నుండి జాయింట్ కలెక్టర్ డి.కె.బాలాజి, డి.ఆర్.ఓ శ్రీనివాసులు, ఏ.డి సర్వే జయరాజ్ పాల్గొన్నారు.

స్థానికులకు ప్రత్యేక దర్శనం కల్పించాలి : చింతామోహన్

తిరుపతి సిటి : భారత్ జూడోయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందని, కాంగ్రెస్ పార్టీని జనం కోరుకుంటున్నారని కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్ అన్నారు. వైకుంఠ ఏకాదశి, జనవరి ఫస్టుకు స్థానికులకు ప్రత్యేక ప్రవేశ దర్శనం కల్పించాలని డిమాండ్‌చేశారు. ధర్మారెడ్డి మంచి అధికారని, టిటిడి ఆదాయాన్ని పెంచడంలోనూ, పరిపాలనలోనూ మంచి మార్పులు తీసుకొచ్చారన్నారు. ఆయన కొడుకు చనిపోవడం విషాదకరమన్నారు. గతంలో ఐవైఆర్ క్రిష్ణారావు, శ్రీనివాసరాజు ఈవోలుగా ఉన్నపుడు వారి కుటుంబాల్లోనూ ఆప్తులు చనిపోయారని, అయినా వారు వెంటనే విధులకు హాజరయ్యారని గుర్తు చేశారు. రాకూడదని ఆగమశాస్త్రాల్లోనూ, వేదాల్లోనూ ఎక్కడా రాయలేదని తెలిపారు.

చాలా సంతోషంగా ఉంది : అజయ్

నా మీరు అజయ్. సూళ్లూరుపేట మన్నారు పోలూరులో నివసిస్తున్నాను. మాది మధ్య తరగతి కుటుంబం. మా నాన్న వ్యవసాయం చేస్తూ మమ్మల్ని చదివిస్తున్నారు. నేను తడ ప్రభుత్వ ఐటిఐ కాలేజీలో వెల్డర్ కోర్సు పూర్తి చేశాను. వెల్డర్ కోర్సు పూర్తి చేసిన నేను ఇంటి దగ్గర ఉంటూనే ఉద్యోగం కోసం అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నాను. అనుకోకుండా ఒక రోజు ఫేస్ బుక్ ద్వారా ఏ పి ఎస్ ఎస్ డి సంస్థ గురించి తెలుసుకొని 45 రోజులు శిక్షణ తీసుకోవడం జరిగింది. శిక్షణ అనంతరం శ్రీసిటీ లోని ఆల్ స్టో మ్ లో సంవత్సరానికి 2 లక్షల 50 వేల ప్యాకేజ్ తో ఉద్యోగంలో జాయిన్ అయ్యాను. మా కుటుంబ సభ్యులు చాలా సంతోషంగా ఉన్నారు. నా ఖర్చులకు అమ్మానాన్నలపై ఆధారపడకుండా ఈ ఉద్యోగ అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటాను.

నా కల నెరవేరింది : క్రాంతి

నా పేరు క్రాంతి. నేను సూళ్లూరుపేట టౌన్ లో నివసిస్తున్నాను. మాది వ్యవసాయ కుటుంబం. నేను తడ ప్రభుత్వ ఐటిఐ కాలేజీలో వెల్డర్ కోర్సు పూర్తి చేశాను. ఉద్యోగం కోసం ఎన్నో ప్రయత్నాలు చేసి చాలా నిరాశ చెందాను. మా నా స్నేహితుల సహాయంతో నేను ఏ పి ఎస్ ఎస్ డి సంస్థ వారిని సంప్రదించి 45 రోజులు శిక్షణ తీసుకున్నాను. శిక్షణ అనంతరం శ్రీసిటీ లోనీ ఆల్ స్టో మ్ లో ఉద్యోగం సంపాదించాను. ఉద్యోగం చేయాలనే నా కల నెరవేరింది. నిరుద్యోగ యువతీ యువకులకు త్వరగా ఉద్యోగం పొందడానికి ఇది చక్కని వేదిక అని చెప్పడానికి గర్వంగా ఉంది.

స్కిల్ హబ్‌తో 'ఉపాధి'

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువతకు విద్యతో పాటు అంతర్జాతీయ నైపుణ్యాన్ని పెంపొందించాలనే సంకల్పం దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివద్ధి విభాగం ద్వారా జిల్లాల వారీగా నైపుణ్యాభివద్ధి శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసి నిష్ణాతులతో బహుళ జాతి రంగాలలో శిక్షణ ఇస్తూ యువత జీవితాల్లో వెలుగులు నింపుతోంది. ఉద్యోగ అవకాశాలను కల్పించే దిశగా అడుగులు వేస్తోంది.

తిరుపతి జిల్లాలోని సత్యవేడు, సూళ్ళూరుపేట, తిరుపతి, వెంకటగిరి, గూడూరు, శ్రీ కాళహస్తి ,చంద్రగిరి నియోజక వర్గాలలో ఏడు స్కిల్ హబ్ కేంద్రాల్లో భాగంగా నాలుగు స్కిల్ హబ్ కేంద్రాలైన సూళ్ళూరుపేట, తిరుపతి, వెంకటగిరి, చంద్రగిరి స్కిల్ హబ్ కేంద్రాలలో 210 మంది ట్రైనింగ్ పొందుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పార్లమెంటుకు ఒక స్కిల్ కాలేజ్ ఏర్పాటు చేసి ఉచితంగా వసతి, భోజనాలు సదుపాయాలు కల్పించి సాంకేతికపరమైన అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సులలో శిక్షణ ఇచ్చి వారికి మల్టీ నేషనల్ కంపెనీలలో ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుంది. పదవ తరగతి లేదా పై చదువులు చదివిన 18 నుంచి 35 ఏళ్ల వయస్సులోపు యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తోంది. జిల్లాలోని ఎంప్లాయిమెంట్, సీడప్, రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో వివిధ మల్టీ నేషనల్ కంపెనీలు నిర్వహించిన జాబ్ మేళాలో తిరుపతి జిల్లాకు చెందిన సుమారు 1113 మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగింది.

- తిరుపతి జిల్లాలో జరిగిన జాబ్ మేళా ద్వారా ఎంపికైన వారీ వివరాలు:

- ఇండస్ట్రీ కస్ట మైడ్ స్కిల్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా 7 కంపెనీలకు సుమారు 300 మంది యువత హాజరూ కాగా 119 మంది యువత ఉద్యోగాలకు ఎంపికయ్యారు.
- శ్రీ వి ఎస్ ఎస్ సి గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ సూళ్లూరుపేట జరిగిన జాబ్ మేళాలో 350 మంది హాజరు కాగా 156 మంది యువత ఉద్యోగాలకు ఎంపికయ్యారు.
- ఎస్వీ పాలిటెక్నిక్ కాలేజీ తిరుపతి లో జరిగిన జాబ్ మేళాకు 56 మంది హాజరు కాగా 18 మంది యువత ఉద్యోగానికి ఎంపికయ్యారు.
- ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నాయుడుపేట లో జరిగిన జాబ్ మేళా కు 82 మంది యువత హాజరూ కాగా 34 మంది యువత ఉద్యోగాలకు ఎంపికయ్యారు.
- తిరుపతి గీతం ఇన్స్టిట్యూషన్స్ లో జరిగిన జాబ్ మేళాకు 254 మంది హాజరు కాగా 134 మంది యువత ఉద్యోగాలకు ఎంపికయ్యారు.
- జడ్ పి పి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల గూడూరు లో జరిగిన జాబ్ మేళా కు 250 మంది హాజరు కాగా 109 మంది యువత ఉద్యోగానికి ఎంపికయ్యారు.
- ప్రభుత్వ ఐటిఐ కాలేజీ వెంకటగిరి నందు జరిగిన జాబ్ మేళాకు 437 మంది హాజరు కాగా 85 మంది యువత ఉద్యోగానికి ఎంపికయ్యారు.
- ప్రభుత్వ ఐటిఐ కాలేజీ తిరుపతి రూరల్ నందు జరిగిన జాబ్ మేళాకు 242 మంది హాజరు కాగా 125 మంది యువత ఉద్యోగానికి ఎంపికయ్యారు.
- జడ్ పి ప్రభుత్వ బాలురు ఉన్నత పాఠశాల శ్రీకాళహస్తి లో జరిగిన జాబ్ మేళా కు 642 మంది హాజరు కాగా 333 మంది యువత ఉద్యోగానికి ఎంపికయ్యారు.

'జాబ్‌మేళా'ద్వారా 1113 మందికి ఉద్యోగాలు

కుటుంబానికి అండగా నిలిచాను: : అనిల్

నా పేరు అనిల్. నేను సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజీ పుత్తూరు లో డిప్లమా మెకానిక్ పూర్తి చేశాను. మానాన్న లారీ డ్రైవర్ గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఉద్యోగ అవకాశం రాక నిరాశ పొందాను. నా స్నేహితుల సహాయంతో ఏ పీ ఎస్ ఎస్ డీ సీ ద్వారా ఇండస్ట్రీ కష్టమైడ్ సిల్క్ ట్రైనింగ్ లో 45 రోజులు శిక్షణ పొందిన అనంతరం అల్ స్టో మ్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాను. నాకు ఈ ఉద్యోగ అవకాశాన్ని కల్పించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ధన్యవాదాలు.

యువతకు ఉద్యోగ భద్రత : కలెక్టర్ కె. వెంకటరమణారెడ్డి

జిల్లాలో ఉన్న నైపణ్యాభివద్ధి సంస్థ ద్వారా ట్రైనింగ్ శిక్షణ కేంద్రాలలో వివిధ అంశాలలో యువతకు శిక్షణ ఇప్పిస్తూ నిరుద్యోగ యువతకు ఉద్యోగ భద్రత కల్పిస్తున్నాం. తిరుపతి జిల్లాలో ఇప్పటివరకు వివిధ జాబ్ మేళాల ద్వారా చాలామందికి వివిధ సంస్థల్లో, పరిశ్రమల్లో ఉద్యోగాలు లభించాయి. భవిష్యత్తులో కూడా మరిన్ని జాబ్ మేళా నిర్వహించి మరింతమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా కషి చేస్తాము.

వైసీపీ ప్రభుత్వంలో గడప గడపకు సంక్షేమం

ప్రజాశక్తి-కేవీబీపురం: కేవీబీపురం మండలంలోని మిట్టకండ్రిగ గ్రామంలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొని ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందాయా.. లేదా తెలుసుకున్నారు. ఇంటింటికీ ప్రభుత్వ పథకాలు అందేలా వాలంటీర్లు పర్యవేక్షించాలని సూచించారు. పథకాలు పార్టీలకు అతీతంగా ప్రతిఒక్కరికి అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులు, వాలంటీర్లపై ఉందన్నారు. కార్యక్రమంలో హిస్టరీ అకాడమీ డైరెక్టర్ గవర్ల కష్ణయ్య, ఎంపీపీ మునిలక్ష్మి నందకుమార్, జడ్పీటీసీ మునెమ్మ, సర్పంచుల సంఘ అధ్యక్షుడు రాము, వైసీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పరిష్కారానికి వాలంటీర్లు,కన్వీనర్లు ముందుండాలి

ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ చేరవేద్దామని.. వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు సహకరించాలని ఎమ్మెల్యే ఆదిమూలం అన్నారు. గురువారం కేవీబీపురం మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయం కన్వీనర్లు, వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యవేడు శాసనసభ్యులు మాట్లాడుతూ మండలంలోని 19 సచివాలయాల్లో కొత్తగా నియమించిన కన్వీనర్లు, వాలంటీర్లు ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలతో ఎంత లబ్ధిపొందారో ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలని సూచించారు. ఇంటింటికీ పథకాలు అందాయని.. ఇంకా అర్హులై ఉండి పథకాలు అందని వారెవరైనా ఉంటే వెంటనే సచివాలయాల్లో దరఖాస్తులు స్వీకరించి వారికి లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ మండలాధ్యక్షులు గవర్ల కష్ణయ్య, ఎంపీపీ మునిలక్ష్మి నందకుమార్, వైస్ ఎంపీపీ సరస్వతి, శీను యాదవ్, జడ్పీటీసీ మునెమ్మ సుబ్బయ్య, లాల్‌బాబు యాదవ్, ఏపీ మోడల్ స్కూల్ ఛైర్మన్ హరిబాబు, చిరంజీవి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పింఛన్లు క్రమబద్ధీకరించాలి

ప్రజాశక్తి-గూడూరు: వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళల పింఛన్లను అకారణంగా రద్దు చేయడం దారుణమని వైసీపీ సీనియర్ నాయకులు చేవూరు విజయమోహన్‌రెడ్డి అన్నారు. గురువారం గూడూరు పురపాలక శాఖ కార్యాలయంలో రద్దయిన పింఛన్లు మళ్లీ మంజూరు చేయాలని కోరుతూ కమిషనర్ తోట సాయినాథ్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేద ప్రజల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుండటం గత నాలుగేళ్లుగా గమనిస్తున్నామన్నారు. అధికారుల నిర్లక్ష్యంతో చెన్నూరు, నెల్లటూరు గ్రామాలతోపాటు మండలంలో 500లకు పైగా వృద్ధుల పింఛన్లు కోల్పోయే పరిస్థితి నెలకొందన్నారు. కార్యక్రమంలో నాయకులు కరుణాకర్‌రెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

స్టూడెంట్స్ క్యాంటీన్ ప్రారంభం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పుత్తూరు పురపాలక సంఘం పరిధిలోని పిళ్లారిపట్టు పాలిటెక్నిక్ కళాశాలలో స్టూడెంట్స్ క్యాంటీన్‌ను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పట్టణానికి కళాశాల దూరంగా ఉందని.. విద్యార్థుల సౌకర్యం కోసం క్యాంటీన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పుత్తూరు మున్సిపల్ ఛైర్మన్ హరి, వైస్ ఛైర్మన్లు శంకర్, జయప్రకాష్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు, వన్నెకుల క్షత్రియ సంఘ నాయకులు, రాష్ట్ర డైరెక్టర్లు, కమిటీ ఛైర్మన్లు, ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోహన్ మృతి పార్టీకి తీరని లోటు

ప్రజాశక్తి-కేవీబీపురం: కేవీబీపురం మండలంలోని కోటమంగాపురం గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకుడు మోహన్ మృతి పార్టీకి తీరని లోటని ఆపార్టీ మండలాధ్యక్షులు రామాంజులనాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోహన్ పార్టీ బలోపేతం కోసం ఎల్లవేళలా కషి చేసేవారని.. అలాంటి మంచి వ్యక్తి మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. తిరుపతి పార్లమెంట్ రైతు విభాగం ప్రధాన కార్యదర్శి గోపీనాథ్‌రెడ్డి, తిరుపతి పార్లమెంట్ యువత అధికార ప్రతినిధి అవసరం సురేష్‌రెడ్డి, కుమార్‌రెడ్డి, గోపిరెడ్డి, రమణయ్య తదితరులు నివాళులు అర్పించారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

ప్రజాశక్తి-రేణిగుంట: రేణిగుంట పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కుమార్తె పవిత్రరెడ్డి చేతుల మీదుగా ట్యాబ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, జడ్పీటీసీ సంధ్యారాణి, వైస్ ఎంపీపీ సుజాత, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

కోవిడ్ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: ప్రతిఒక్కరూ కోవిడ్‌వ నిబంధనలు పాటించాలని తహసీల్దారు చంద్రశేఖర్‌నాయుడు సూచించారు. గురువారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో కోవిడ్‌పై మండల స్థాయి అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సచివాలయాల్లో అనుమానిత కోవిడ్ లక్షణాలు ఉన్నవారికి కరోనా పరీక్షలు నిర్వహించి పాజిటివ్ వచ్చిన వారిని సచివాలయం పరిధిలోనే క్వారంటైన్ నిర్వహించి వారికి మందుల కిట్లు అందించాలని తెలిపారు. ఆక్సిజన్ సిలిండర్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో త్రివిక్రమరావు, వైద్యాధికారులు మాధవీలత, దివాకర్, ఎస్సై మంజునాథరెడ్డి, పంచాయతీరాజ్ ఇంజినీర్ నాగరాజు, గహనిర్మాణ సంస్థ ఇంజినీరు సుబ్రహ్మణ్యం, ట్రాన్స్‌కో ఏఈ పుణ్యకోటి .తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలో అభివృద్ధి శూన్యం

ప్రజాశక్తి-రేణిగుంట: వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర అభివద్ధి శూన్యమని.. శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి ఆదేశాల మేరకు రేణిగుంట పట్టణంలోని 13, 14 వార్డుల్లో గురువారం టీడీపీ మండల నాయకులు 'ఇదేమి ఖర్మ.. మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మునిచంద్రారెడ్డి, పట్టణాధ్యక్షుడు మహబూబ్‌బాషా, పుష్పనాదం, సుబ్రహ్మణ్యం, కన్నా రెడ్డి, బాబు, రవి, భాస్కర్, నాగేశ్వరరావు, మేరీ, కిరణ్, సంపత్, నవాబ్, కృష్ణప్రసాద్, ధనంజయ్ తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లు సైనికుల్లా పనిచేయాలి

ప్రజాశక్తి-రేణిగుంట: పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో గురువారం ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో సవాలయం కన్వీనర్లు, వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. రేణిగుంట మండల ఇన్‌ఛార్జి పవిత్రరెడ్డి పాల్గొని మాట్లాడారు. జగనన్న తీసుకొచ్చిన వాలంటీరు వ్యవస్థతో ప్రజలకు వెంటనే సేవలందిస్తున్నారన్నారు. కోవిడ్ సమయంలో వాలంటీర్లు సైనికుల్లా పనిచేశారని.. జగనన్న ప్రభుత్వం కోవిడ్ సమయంలో ప్రజలకు మాట ఇచ్చిన ప్రకారం సంక్షేమ పథకాలు ఆపకుండా అమలు చేశారని తెలిపారు. గత 30 ఏళ్లలో ఎన్నడూ లేని అభివధి నేడు శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అభివధి చేసి చూపుతున్నారన్నారు. రేణిగుంట పట్టణంలో ఎండాకాలంలో నీటి కొరత లేకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో మాట్లాడి రూ.14 కోట్ల వ్యయంతో తెలుగుగంగ నీరు తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కరోనా కాలంలో ఎమ్మెల్యే ప్రజల కోసం నిత్యావసర సరుకులు ఇంటింటికీ పంపిణీ చేశారన్నారు. కార్యక్రమంలో రేణిగుంట ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, జడ్పీటీసీ సంధ్యారాణి, వైస్ ఎంపీపీ సుజాత, సింగిల్ విండో ఛైర్మన్ గణేష్‌రెడ్డి, సర్పంచ్ నగేష్, ఉప సర్పంచ్ ఇర్ఫాన్, పట్టణ అధ్యక్షులు ప్రభాకర్, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బైజుస్‌పై అవగాహన కల్పించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

సుస్థిర అభివద్ధి లక్ష్యాల అమలులో అనీమియా, ప్రసూతి మరణాలు లేకుండా చూడాలని, 8వ తరగతి విద్యార్థులకు అందిస్తున్న బైజుస్ ట్యాబ్ ల పంపిణీ పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లను, జాయింట్ కలెక్టర్ లను ఆదేశించారు. గురువారం సాయంత్రం అన్నిజిల్లాల కలెక్టర్లతో, జాయింట్ కలెక్టర్ లతో వర్చువల్ విధానంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు కార్యక్రమాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ముఖ్యమంత్రి సలహాదరు సమీర్ శర్మ లు సమీక్ష నిర్వహించగా జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్ కె.వెంకట రమణ రెడ్డి, జే సి డి.కే బాలాజీ, అధికారులు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు మాతా శిశు మరణాలు తగ్గించేందుకు జిల్లాలో వారంలోపు కాన్పు అయ్యే మహిళలు , హై రిస్క్ గర్భవతులను గుర్తించి జాబితా సిద్ధంతో అన్ని రకాల జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఇప్పటికే ఆదేశించిన మేరకు సిబ్బంది నియామకం జరగాలని, విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణాలు వేగవంతం చేయాలని అన్నారు. ముఖ ఆధారిత హాజరు వంద శాతంగా ఉండాలని అన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ 104 పర్యటనలో గర్భవతుల డేటా అందుబాటులో ఉండాలని అన్నారు. సమావేశంలో డి.ఆర్.ఓ. శ్రీనివాస రావు, ఏ డి సర్వే జయరాజ్, జిల్లా ప్లానింగ్ స్టాటిస్టికల్ అధికారి అశోక్ కుమార్, డి ఎల్ డి ఓ సుశీల దేవి, జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారిణి జయలక్ష్మి, డ్వామా పిడీ శ్రీనివాస ప్రసాద్, డి ఎం హెచ్ ఓ శ్రీహరి, డి.ఈ.ఓ. శేఖర్ పాల్గొన్నారు.

రహదారుల భూసేకరణ వేగవంతం కావాలి: ప్రద్యుమ్న

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

జాతీయ, రాష్ట్ర రహదారుల ప్రాధాన్యతను గుర్తించి భూసేకరణ, పరిహారం చెల్లింపులు చేపట్టి రహదారుల నిర్మాణాల వేగవంతానికి చర్యలు చేపట్టాలని రాష్ట్ర రోడ్డు రవాణా, ఆర్ అండ్ బి ప్రిన్సిపల్ సెక్రటరీ పి.ఎస్.ప్రద్యుమ్న సూచించారు. గురువారం మధ్యాహ్నం అమరావతి నుండి రాష్ట్ర రోడ్డు రవాణా, ఆర్ అండ్ బి ప్రిన్సిపల్ సెక్రటరీ అన్ని జిల్లాల కలెక్టర్ లతో, జాయింట్ కలెక్టర్ లతో ఎన్.హెచ్.ఎ.ఐ. , ఆర్ అండ్ బి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.కలెక్టరేట్ నుంచి జేసీ డికె బాలాజీ, ఎన్‌హెచ్ పీడీ హరికృష్ణ, డిఆర్ఓ శ్రీనివాసరావు హాజరయ్యారు. ప్రద్యుమ్న మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రహదారుల నిర్మాణాలకు రూ.50 వేల కోట్లు అందుబాటులో ఉందన్నారు. జేసీ డికె బాలాజీ వివరిస్తూ జిల్లాలో 232 హెక్టార్ల భూసేకరణకు సంబంధించి జనవరి 9 నాటికి పూర్తి చేస్తామని, రేణిగుంట – నాయుడుపేట జాతీయ రహదారికి సంబంధించి పనులు జరుగుతున్నాయన్నారు. భూసేకరణ విషయంలో సదాబైనామా భూముల వల్ల పరిహార చెల్లింపులు ఆలస్యం అవుతున్నాయని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ అధికారులు, ఎన్.హెచ్.ఎ.ఐ., ఆర్ అండ్ బి శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలపై పోరాడండి : రిజిస్ట్రార్

ప్రజాశక్తి - క్యాంపస్: రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాల విద్యార్థుల యొక్క పలు రకాల సమస్యలపై పోరాటాలు చేసి సమస్యల పరిష్కార దిశగా కషి చేయాలని ఎస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య ఓఎండి హుస్సేన్ పిలుపునిచ్చారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని సెనెట్ హాల్ లో గురువారం గిరిజన నవ సమాజ సంఘం ప్రథమ వార్షికోత్స వం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రజలకు, విద్యార్థులకు ఈ సంఘం చేస్తున్న సేవలను కొనియాడారు. గిరిజన నవ సమాజ వ్యవస్థాపక అధ్యక్షులు పాలిత్య శివశంకర్ నాయక్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని వారి యొక్క సమస్యలను పరిష్కరించడం కోసం నిరంతరం పోరాటాలు చేస్తామన్నారు. విద్య, వైద్యం, ఉపాధి, నినాదంతో విద్యార్థుల సమస్యలను పరిష్కరించడమే తమ లక్ష్యమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దేవా భార్గవ్, పార్వతి పాల్గొన్నారు.

ఘనంగా చిల్డ్రన్స్ హైజిన్ పార్లమెంట్

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: అపోలో హాస్పిటల్ ఆధ్వర్యంలో ఒకరోజు పాటు చిల్డ్రన్స్ హైజిన్ పార్లమెంటును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 60 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆ సంస్థ ఛైర్‌పర్సన్ డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య రక్షక్ కార్యక్రమానికి స్వల్పకాలిక, దీర్ఘకాలిక లక్ష్యాలు ఉన్నాయన్నారు. స్వల్పకాలిక లక్ష్యాలలో పరిశుభ్రత సంబంధిత కారణాల చేత వ్యాధుల ప్రభావం తగ్గించడం, దీర్ఘకాలిక లక్ష్యాలలో పరిశుభ్రత నడుమ సంబంధం అర్థం చేసుకొని వ్యక్తిగతంగా ఇల్లు కమ్యూనిటీ స్థాయిలో వాటిని ఆచరించ కలిగిన సమాజాన్ని నిర్మించాలన్నారు. ఈ సమాజం నీరు పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అందుకు సంబంధించి అపోలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ హైజిన్ పార్లమెంట్ నిర్వహించామన్నారు. ఇందులో 60 ప్రభుత్వ పాఠశాలల నుంచి 600 మంది విద్యార్థులు. 60 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. నంతరం సాంస్కతిక కార్యక్రమాలు జరిగాయి.

సప్త గో ప్రదక్షిణ మందిరాన్ని దర్శించిన తమిళనాడు గవర్నర్

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: తమిళనాడు గవర్నర్ రవీంద్ర నారాయణ రవి కుటుంబ సమేతంగా గురువారం సాయంత్రం అలిపిరి వద్ద గల టీటీడీ సప్త గో ప్రదక్షిణ మందిరాన్ని దర్శించారు. గో ప్రదక్షిణ మందిర నిర్మాణ దాత ఎ జె శేఖర్ ఈ సందర్భంగా గవర్నర్ దంపతులకు స్వాగతం పలికారు. గవర్నర్ దంపతులు వేణుగోపాల స్వామికి పూజలు చేసిన అనంతరం గో ప్రదక్షిణ చేసి, గోపూజ నిర్వహించారు. అనంతరం గో తులాభారంలో పాల్గొని గోవుకు సమగ్ర దాణా అందించడానికి రూ. 6600 గోశాల డైరెక్టర్ డాక్టర్ హరినాథ్ రెడ్డికి అందజేశారు . టీటీడీ ఆధ్వర్యంలో దాత ఎ జె శేఖర్ సప్త గో ప్రదక్షిణ మందిరాన్ని నిర్మింప చేయడం అభినందనీయమని, ఇలాంటి ధార్మిక కార్యక్రమాలను మరింతగా ముందుకు తీసుకుపోవాలని గవర్నర్ అన్నారు.

టయోటా కిర్లోస్కర్ నూతన ధరలు విడుదల

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: టయోటా కిర్లోస్కర్ మోటార్ అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న తమ నూతన ఇనోవా హైక్రాస్ ధరలను గురువారం విడుదల చేసింది. ఈ సందర్భంగా టి కే యం సేల్స్ అండ్ స్ట్రాటజిక్ మార్కెటింగ్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ మాట్లాడుతూ దేశంలో ఇనోవా ఐ క్రాస్ అత్యంత ప్రతిష్టాత్మకమైన మైలురాయిగా నిలిచిందన్నారు . దేశవ్యాప్తంగా ఈ వాహనానికి అపూర్వమైన స్పందన అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. నూతన ఇనోవా ఐక్రాస్ ధరలు వెల్లడించామన్నారు. 18 లక్షల 30 వేలనుంచి 28 లక్షల 97 వేల వరకు ఎక్స్ షోరూమ్ లో లభిస్తుందన్నారు. 23 . 23 కిలోమీటర్లు లీటర్ మైలేజ్ అందిస్తుంది అన్నారు. హై క్లాస్ వాహనాలను సూపర్ వైట్, ప్లాటినం వైట్ పెరల్ , సిల్వర్ మెటాలిక్ , ఆటిట్యూడ్ బ్లాక్ మికా, స్పార్క్లింగ్ బ్లాక్ పెరల్ క్రిస్టల్ షైన్ , అవంతి గ్రేడ్ బ్రాంజ్ మెటాలిక్ వంటి కలర్లతో లభ్యం అవుతాయన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సచివాలయ కన్వీనర్లు ప్రజల్లోనే ఉండాలి

ప్రజాశక్తి-దక్కిలి: వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు ప్రజల్లోనే ఉండాలని మాజీ మంత్రి వెంకటగిరి నియోజకవర్గ శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్ల సమావేశంలో రెడ్డి కార్పొరేషన్ ఛైర్మన్, వెంకటగిరి నియోజకవర్గ పరిశీలకులు సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఆయన మాట్లాడారు. మెట్టవడ్డేపల్లి లో గడపగడపకి మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా పనిచేయాలని సచివాలయ కన్వీనర్లకు, వాలంటీర్లకు సూచనలు చేశారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భరత్‌రెడ్డికి ఘనసన్మానం

ప్రజాశక్తి-తొట్టంబేడు: జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకుని సేవలు చేయాలని పలువురు పిలుపునిచ్చారు. తొట్టంబేడు మండలం రాంబట్లపల్లెకు చెందిన సంఘ సేవకులు, యువనేత కలవగుంట భరత్ రెడ్డిని ఇటీవల జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా కలవగుంట భరత్‌రెడ్డిని గురువారం తొట్టంబేడు మండలం రామచంద్రాపురానికి చెందిన యువత సన్మానం చేశారు. కార్యక్రమంలో షబ్బీర్‌బాషా, ధనశేఖర్, గోవిందుస్వామి, రమేష్, వెంకటేష్, విజయ్, అబ్బు, నంద, వెంకట్, సూరిబాబు, శీను, సుబహాన్, వెంకటేష్. రమేష్, ఆబిద్, రవి, లితీష్, పవన్, దాము తదితరులు పాల్గొన్నారు.

యోగాయే ఆరోగ్యరక్ష

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: లయన్స్ క్లబ్ అఫ్ తిరుపతి సెవెన్ హిల్స్ అధ్యక్షులు ఆర్కాట్ కష్ణప్రసాద్, కార్యదర్శి వి.జగన్నాథం అధ్వర్యంలో మునిసిపల్ ప్రకాశం పార్క్ వాకర్స్ అసోసియేషన్ సహకారంతో గురువారం ఉదయం 6 గంటలకు తిరుపతిలో తిరుమల బైపాస్ రోడ్డు నందు గల ప్రకాశం మునిసిపల్ పార్క్ లో యోగ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా మునిసిపల్ కార్పొరేటర్ నరసింహాచారి, లయన్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధి మక్కిన భాస్కర్ , మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వెంకటరెడ్డి విచ్చేసారు.ఈ కార్యక్రమంలో యోగ మాస్టర్ వెంకటేశ్వర్లు, ఎర్రం రెడ్డి, చిన్ని, గోపినాథ్, రఘు, శ్యాంబోలు హరినాథ్, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

పక్కగా రీ సర్వే చేయాలి: ఆర్డీవో

ప్రజాశక్తి-వెంకటగిరి : పక్కగా రీ సర్వే చేయాలని గూడూరు ఆర్డీవో కిరణ్‌కుమార్ సూచించారు. గురువారం మండలం లోని సోమసానికుంట పంచాయతీలో జరుగుతున్న రీ సర్వే ను పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్రామాలలో పూర్తి వివరాలు తెలుసుకుని సర్వే చేయాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతంలో క్షేత్రస్థాయిలో రెవెన్యూ సిబ్బంది చేస్తున్న సర్వేను పరిశీలించి తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. తహసీల్దారు శ్రీనివాసులు పాల్గొన్నారు.

వ్యాపార వేత్తలుగా మహిళలు రాణించాలి

ప్రజాశక్తి- వెంకటగిరి: వ్యాపార వేత్తలుగా మహిళలు రాణించాలని తిరుపతి జిల్లా వైయస్సార్ క్రాంతి పథకం అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మావతి పేర్కొన్నారు. గురువారం తిరుపతి జిల్లా వెంకటగిరి వెలుగు కార్యాలయంలో పొదుపు మహిళలకు శిక్షణ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూక్ష్మ ,చిన్న వ్యాపార వేత్త లుగా మహిళలు రాణించాలని ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు శిక్షణ ఇస్తోందన్నారు. బ్యాంక్ లోనుకు ప్రభుత్వ సబ్సిడీ రూ.లక్షకు 30 శాతం ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం జిల్లా మొత్తం 1400 మందికి మహిళలకు శిక్షణ ఇచ్చామన్నారు. ట్రైనర్ హేమాద్రి, ఏపీఎం జమున రాణి, దక్కిలి ఏటీఎం పోలమ్మ,సీసీలు పాల్గొన్నారు

చిన్నారి పింఛన్ తొలగింపు అన్యాయం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: అంగవైకల్యం కలిగిన పిల్లల పెన్షన్లను తొలగించడం అన్యాయమని.. చిత్తూరు పార్లమెంటరీ మహిళా కార్యదర్శి బసంతి పేర్కొన్నారు. టీడీపీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఉత్తర్వులు.. నగరి టీడీపీ ఇన్‌ఛార్జి గాలి భానుప్రకాష్ ఆదేశాల మేరకు పుత్తూరు రూరల్ మండలం తొరూరు, గోపాలకష్ణాపురం పంచాయతీలలో మహిళలతో చిత్తూరు పార్లమెంట్ మహిళా కార్యదర్శి బాసంతి మాటామంతి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలలు ఎదురుకుంటున్న సమస్యలు తెలిపారు. గతంలో నలభై ఐదేళ్లకే పెన్షన్లు ఇస్తామని చెప్పి ఓట్లు గుంజుకొని అధికారం వచ్చాక నిబంధనలు పెట్టి అంగవైకల్యం కలిగిన చిన్నారికి పెన్షన్ రానివ్వకుండా చేసిన ఘనత వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే సాధ్యమన్నారు. కార్యక్రమంలో నగరి నియోజకవర్గ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి నాగరత్న, పుత్తూరు పట్టణ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మోహన, వరలక్ష్మి, రుక్కమ్మ, భువనేశ్వరి, మాజీ సర్పంచ్ హేమావతి, అనిత, వల్లెమ్మ, సరసమ్మ, రూరల్ అధ్యక్షులు రవికుమార్, రూరల్ ప్రధాన కార్యదర్శి అరవ బాలాజీ, ఎస్టీసెల్ అధ్యక్షులు హరిగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరులో విచ్చలవిడిగా గ్రావెల్ తరలింపు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పుత్తూరులో ప్రభుత్వ అనుమతి లేకుండా విచ్చలవిడిగా గ్రావెల్ తరలిస్తున్నారు. అయినా ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడంలేదు. నారాయణవనం మండల సరిహద్దుల్లోనే పట్టపగలే ప్రభుత్వ అనుమతి లేకుండా విచ్చలవిడిగా గ్రావెల్ మాఫియా జరుగుతోంది. గ్రావెల్ మాఫియాపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. రాజకీయ నాయకుల పేర్లు చెప్పుకొని శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ వెనుక భాగంలో పెద్ద ఎత్తున రియల్ ఎస్టేట్ వ్యాపారులు గుట్టను తవ్వి తరలిస్తున్నారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం దారుమని ప్రజలు వాపోతున్నారు. అక్రమ రవాణాలను నిలుపుదల చేయకుంటే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని ప్రజా సంఘాలు తెలిపారు.

గిరిజనకాలనీలో వీధిదీపాల ఏర్పాటు

ప్రజాశక్తి-దొరవారిసత్రం : దొరవారిసత్రం మండలం తనియాలి పంచాయతీ గిరిజనకాలనీలో పంచాయతీ నిధులలో సుమారు రూ.8 లక్షలతో విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేసి వీధిదీపాలు అమర్చినట్లు సర్పంచ్ తుపాకుల సుబ్బమ్మ తెలిపారు. ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి ఒకటిన్నర కిలోమీటర్ల దూరం వరకు 39 కరెంటు స్తంభాలు, 45 వీధిదీపాలు వేసినట్లు పేర్కొన్నారు. మండల వైసీపీ నాయకులు తనియాలు గ్రామానికి చెందిన భాస్కర్ రెడ్డి పర్యవేక్షణలో పనులన్నీ వారం రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు.

శ్రీసిటీని సందర్శించిన జాగృతి యాత్రా బృందం

ప్రజాశక్తి - వరదయ్యపాలెం: దేశంలోని వివిధ రాష్ట్రాలు, విదేశాలకు చెందిన దాదాపు 600 మంది జాగృతి యాత్ర బృంద సభ్యులు గురువారం శ్రీసిటీని సందర్శించారు. యువ పారిశ్రామికవేత్తలను తయారు చేసే లక్ష్యంతో జాగృతి సేవా సంస్థాన్ స్వచ్ఛంద సంస్థ ఏటా చేపట్టే ఆ జాగృతి యాత్ర ప్రత్యేక రైలు ప్రయాణం ద్వారా ఈనెల 25న ముంబాయి నుంచి ప్రారంభమయ్యింది. గురువారం ఉదయం సూళ్లూరుపేట రైల్వేస్టేషన్ చేరుకుని అక్కడనుంచి ప్రత్యేక బస్సుల ద్వారా శ్రీసిటీకి విచ్చేశారు. జాగృతి సేవా సంస్థాన్ ఎన్నుకున్న రోల్‌మోడల్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డితో పాటు కొన్ని పరిశ్రమల సీఈవోలను కలిసే అవకాశాన్ని బృంద సభ్యులకు ఈ యాత్ర కల్పిస్తోంది. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి మాట్లాడుతూ కోవిడ్ కారణంగా రెండేళ్ల విరామం తరువాత జాగృతి యాత్ర బృందం శ్రీసిటీకి రావడం ఆనందంగా ఉందన్నారు. ప్రస్తుతం 28 దేశాల నుంచి 200 పైగా కంపెనీలు శ్రీసిటీలో పెట్టుబడులు పెట్టాయన్నారు. ఆటోమోటివ్, లోకోమోటివ్స్, ఎలక్ట్రానిక్స్, ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్స్, ఎఫ్ఎంసీజీ, ఫుడ్ ప్రాసెసింగ్, వేర్‌హౌసింగ్ ఇతర పలు విభాగాలకు చెందిన పరిశ్రమలు ఇందులో ఉన్నాయని తెలిపారు. ఈ కంపెనీలన్నీ శ్రీసిటీని 'మేక్ ఇన్ ఇండియా ఫర్ ది వరల్డ్' గమ్యస్థానంగా మార్చడంతో పాటు ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదపడే కీలక రంగాలలో దిగుమతి ప్రత్యామ్నాయాలను ఉత్పత్తి చేస్తున్నాయని పేర్కొన్నారు. జాగృతియాత్ర ఎనిమిది వేల కిలోమీటర్ల పొడవున 12 ప్రధాన నగరాలైన ముంబాయి, హుబ్లీ, బెంగుళూరు, మధురై, శ్రీసిటీ, విశాఖపట్నం, గంజాం, నలంద, డియోరియా, ఢిల్లీ, తిలోనియా, అహ్మదాబాద్ సందర్శిస్తూ 15 రోజులు యాత్ర సాగనుంది. ఈ ఏడాది జమ్మూ కాశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతం నుంచి 18 మంది యువ పారిశ్రామికవేత్తలు యాత్రాబృందంలో పాల్గొన్నారు. వీరిలో 25 శాతం మంది మహిళలు ఉన్నారు. బృందంలో 35 శాతం కంటే ఎక్కువమంది వారి స్వంత అంకుర వ్యాపార సంస్థలను ప్రారంభించారు.

ఎన్సీఆర్సీ జిల్లా ఛైర్మన్‌గా శంకర్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ తిరుపతి జిల్లా ఛైర్మన్ గా శ్రీకాళహస్తికి చెందిన కె.శంకర్ సుజిత్ రెడ్డిని నియమించారు. ఇటీవల విజయవాడలో జరిగిన ఎన్సీఆర్సీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ కమిషన్ ఆంధ్రప్రదేశ్ ప్రధాన న్యాయమూర్తి సూర్య భాస్కరం, జాతీయ అధ్యక్షులు నాగేశ్వరరావు ఈయనకు నియామక పత్రం అందజేశారు. శంకర్ సుజిత్ రెడ్డి రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. శంకర్ సుజిత్ రెడ్డి నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేయడంతో పాటు ఆయనను అభినందించి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ప్రజా సంబంధాల అధికారిగా నెలబల్లి వేణుగోపాల్ రెడ్డి నియమితులయ్యారు.

3న ఉపాధి బహిరంగ సభ

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: మండలంలోని 13 పంచాయతీల్లో జరిగిన ఉపాధి పనులకు తనిఖీలు జరుగుతున్నాయని.. వచ్చే జనవరి 3న ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉపాధి బహిరంగ సభ జరుగుతుందని ఎంపీడీవో దేవేంద్రబాబు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, కూలీలు హాజరు కావాలని కోరారు.

IN THE COURT OF SENIOR CIVIL JUDGE :: PUTTUR
O.S.NO. 240/2017

Between:
M. Lakshmikanthamma (Died) and another ... Plaintiffs
And:
P.R. Kesavulu Reddy (Died) and others ... Defendants

NOTICE TO THE DEFENDANTS NO. 10 AND 12

To
D10. P. Madhana Mohan Reddy S/o. Late P.R. Kesavulu Reddy
D12. P. Geetha W/o. P. Rajasekhar Reddy
Both are residing at D.No. 18-2-199B, Ashok Nagar, Tirupati Town, Tirupati District. A.P.,

Please take notice that the above suit in O.S. No. 240/2017 is posted to 03-01-2023 for your appearance. So please to be attend on 03-01-2023 at 10.30 A.M. before the Hon'ble Senior Civil Judge's Court, Puttur either in person or through your Advocate and file your objections if any, failing which the matter will be decided exparte against you on your absence.

By order of court
Sd/- K. CHANDRA SEKHAR REDDY
ADVOCATE FOR PLAINTIFF, PUTTUR.

శ్రీ సూళ్ళూరుపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. నెం. 7/2022

మొఘల్ సాబ్‌జాన్ ... వాది
వర్సెస్
1. మొఘల్ మహబూబ్ బాష
2. మొఘల్ జైతుంబి
3. మొఘల్ షరీఫ్
4. మొఘల్ సలీం బాష ... ప్రతివాదులు

టు
డి4: మొఘల్ సలీం బాష తండ్రి మహబూబ్ బాష
పాత హరిజనవాడ, బుజబుజనెల్లూరు, నెల్లూరు అర్బన్,
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా.

దావా నోటీసు

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా వాది మీ మీద దావా వేసి మీకు దావా నోటీసులు పలుమార్లు పంపినను జారీ కానందున పై కోర్టు వారు మీకు దావా నోటీసు U/o 5 Rule 1&5 నోటీసు జారీ చేయమని కోరుతూ పై కోర్టువారు మీ హాజరు నిమిత్తం వాయిదా తే 04-01-2023దిన వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం 10.30 గంటలకు హాజరై మీకున్న అభ్యంతరములను స్వయంగా గానీ మీ ప్లీడరు ద్వారా గానీ తెలుపుకొనవచ్చును. లేనిచో మీ పరోక్షమున ఏమియును లేదని పై దావాలో కోర్టు వారు తీర్మానించెదరు.

వాది తరపు న్యాయవాది
L. GANAPATHI, B.A., B.L.,
Advocate, Sullurpeta - 524 121.